

# పనికిరాని వస్తువులు

మల్లిక్

కూరగాయలు కొనడానికని బజారుకి బయలు దేరాను దారిలో చిరంజీవి ఎదురయ్యాడు. ఎదురౌతూనే అతను చెప్పిన విషయం నన్ను నోటమాటరాని వాడిని చేసింది.

"నీకీ విషయం తెలుసా?"

"ఏ విషయం?" అని అడిగాను

చిరంజీవి కళ్ళలో ఆశ్చర్యం కొట్టొచ్చినట్టు కనిపించింది కొద్ది క్షణాలు వింతగా నావైపు విప్పారిన నేత్రాలతో చూశాడు.

"నీకు తెలీనే పోనట్టుంది ఏమిటీ?"

"ఏ విషయం?" ఆతృతగా అడిగాను చిరంజీవి ముఖం చూస్తుంటే అనిపించింది అతనేదో చెడువార్తే చెప్పబోతున్నాడని.

"రాజారావు పోయాడు" నా ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అన్నాడు.

"ఏ రాజారావు?

నాకు తెలిసిన రాజారావు ఒక్కడే అయినా ఆ ప్రశ్న అడిగానంటే ఎక్కడో ఆశ...నాకు తెలిసిన రాజారావు కాకూడదని

"నీకు ఎంతమంది రాజారావులు తెలుసు?"

"ఓహ్...వెరీ బ్యాడ్ న్యూస్-ఎప్పుడు? ఎలా?"

"హార్ట్ ఎటాక్ వారం అయింది నీకెవరూ చెప్పలేదంటే ఆశ్చర్యంగా ఉంది. రాజారావు నీకు మంచి స్నేహితుడు కనీసం వాళ్ళబ్బాయిలు నీకు వచ్చి చెప్పి ఉండాల్సింది"

"భర్తపోయిన దుఃఖంలో ఆవిడకీ, తండ్రిపోయిన దుఃఖంలో కొడుకులకీ ఏమీ స్ఫురించి ఉండదు నీకీ విషయం ఎప్పుడు తెలిసింది?"

"నిన్ననే-మా బంధువుల యింటికి మారేడ్పల్లి వెళ్ళాను వస్తున్నప్పుడు రాజారావు యింటికి వెళ్ళాను పాపం...ఆవిడని చూస్తుంటే జాలేస్తుంది-నుదుట బొట్టుతో ఎంత కళకళలాడేదని!"

కాస్సేపు ఏమీ మాట్లాడలేకపోయాను నేను. నా కళ్ళ మూలల్లో చెమ్మ ఏర్పడింది తల వంచుకున్నాను నేను.

"రాజారావు పోయాడంటే నాకు ఇంకా నమ్మకం ఏర్పడటంలేదు విచిత్రం...పోయిన వారం ఉన్న మనిషి ఇప్పుడు లేడంటే-అసలు ఈ మనిషి పుట్టుకకి అర్థం ఏమైన ఉందా?"

చిరంజీవి అంటున్నాడు

నా ఆలోచనలు మాత్రం రాజారావు చుట్టూ తిరుగుతున్నాయి

"ఏమిటలా మాటా పలుకూ లేకుండా ఉండిపోయావ్?...టేక్ ఇట్ ఈజీ...మనమందరం పోవాల్సిన వాళ్ళమే వస్తామరి" నా భుజంతట్టి వెళ్ళిపోయాడు చిరంజీవి

నాకు బజారుదాకా వెళ్ళబుద్ధికాలేదు ఒంటినిండా ఏదో తెలియని నిస్సత్తువ క్రమ్మేసింది వెనక్కి తిరిగి యింటివైపు నడక సాగించాను

నాదీ రాజారావుది ఈనాటి స్నేహం కాదు. కాలేజిలో చదివే రోజుల్లో మా పరిచయం ఏర్పడింది రాజారావుది ఎక్కువగా అందరితో కలిసే మనస్తత్వం కాదు. కాని ఎందుకనో నేనంటే రాజారావుకి ఇష్టం ఇద్దరం క్లాసులో ఒకే బెంచిమీద కూర్చునే వాళ్ళం ఎక్కడికి వెళ్ళినా కలిసే వెళ్ళే వాళ్ళం.

**రాజారావుకి నాకూ అన్ని విషయాల్లో కలిసేది, ఒక్క విషయంలో తప్ప. రాజారావు సాయంత్రం వేళల్లో మా కాలనీలోనే వుండే ఒకాయన దగ్గర వీణ నేర్చుకునే వాడు. నువ్వుకూడా నేర్చుకోరాదూ అని అడిగాడు.**

రాజారావుకీ నాకూ అన్ని విషయాల్లో కలిసేది ఒక్క విషయంలో తప్ప అది సంగీతం రాజారావు సాయంత్రం వేళల్లో మా కాలనీలోనే ఉండే ఒకాయన దగ్గర వీణ నేర్చుకునేవాడు. నువ్వూ కూడా నేర్చుకోరాదూ ఇద్దరం కలిసి వెళ్ళొచ్చు అని నన్ను చాలసార్లు అడిగాడు కానీ శాస్త్రీయ సంగీతాన్ని జీర్ణించుకోగల శక్తి లేదా ఓపిక నాలో లేదు

కాలేజీ చదువులు అయిన తరవాత ఇద్దరం ఉద్యోగాల వేటలో పడ్డాం ఇద్దరికీ ఒకేసారి ఉద్యోగం దొరికింది సెక్రటేరియట్‌లో. అయితే మా ఇద్దరి డిపార్టుమెంట్సు మాత్రం వేరు

ఒకసారి రవీంద్రభారతిలో తన వీణ కచేరి ఉంది రమ్మని చెప్పాడు రాజారావు

నాకు చాల ఆశ్చర్యం వేసింది రాజారావు కచేరీలు ఇచ్చేంత నేర్చుకున్నాడా?

రవీంద్రభారతిలో రాజారావు మూడు గంటలసేపు ఇచ్చిన కచేరీ విన్న నాకు మతిపోయింది. అప్పటివరకూ రాజారావు ఏదో కాలక్షేపం కోసం వీణ నేర్చుకుంటున్నాడని అనుకున్నానుగానీ అతనికి శాస్త్రీయ సంగీతంలో అంతటి ప్రావీణ్యం ఉందని నేను ఊహించలేకపోయాను వీణ అంత బాగా వాయించాడంటే దాని వెనుక ఎంతో కృషి ఉండి ఉండాలి

అప్పటినుండీ నాకు బుద్ధి పుట్టినప్పుడు రాజారావు యింటికి వెళ్ళి కాస్సేపు వీణ వినేవాడిని రాజారావు రేడియోలో కూడా వీణ కచేరీలు ఇచ్చేవాడు

నా పెళ్ళి విషయంలో కూడా రాజారావు పాత్ర చాల ఉంది రాజారావే లేకపోతే సునీతతో నా పెళ్ళి అయి ఉండేది కాదు సునీత నేను పని చేసే సెక్షనలోనే టైపిస్టుగా పనిచేసేది. సునీతను చూసిన మొదటి క్షణాన్నే అనిపించింది సునీత నా స్వంతం అయితే ఎంత బాగుణ్ణు అని సునీతతో నా మనసులోని మాటను తెలపడం

ఎలా?... నేను అమ్మతో తప్ప ఇతర ఆడవాళ్ళతో ఎన్నడూ మాట్లాడి ఎరగను. యింటికి ఎన్నడైనా బంధువులు వస్తే వారిలో ఆడవాళ్ళు ఉంటే తప్పించుకుని తిరిగేవాడిని. అది భయమో సిగ్గో అప్పట్లో నాకు తెలీదు.

కానీ సునీత-సునీతను చూస్తుంటే మాట్లాడాలని అనిపించేది కానీ మాట్లాడలేక పోయేవాడిని. ఎప్పుడైనా సునీత పలకరించినా పొడిపొడిగా సమాధానం చెప్పేవాడిని. దానికే గొంతు తడారి పోయేది. అటువంటిది నా మనసులోని మాట, నా ఆరాధన గురించి సునీతకు ఎలా తెలపగలను?

ఒకరోజు రాజారావు ముందు నా బాధ వెళ్ళగక్కేశాను.

'నీకేం పరవాలేదు నేను సునీతతో మాట్లాడతాను' అన్నాడు.

నాకు ఆశ్చర్యం వేసింది. ఎవరితోనూ ఎక్కువగా కలవని రాజారావు సునీల్‌తో నా గురించి మాట్లాడతాడా?

ఇది జరిగే పనేనా?

నా మనసులోని బాధను ఎవరికైనా చెప్పుకుంటే తగ్గుతుందని రాజారావుతో చెప్పానుగానీ అతని సహాయం ఆశించి కాదు.

రాజారావు మాట వరసకు అన్నాడని, అనుకున్నాను గానీ రెండు రోజుల తరువాత లంచ్ టైంలో సునీత నా సీటు దగ్గరికి వచ్చి "మీ మనసులోని మాట మీరు చెప్పలేరా? రాయబారి కావాలా?" అని మెల్లగా అంటూ చిరునవ్వు నవ్వి కదిలి వెళ్ళినప్పుడు అనిపించింది రాజారావు సామాన్యుడు కాదని.

సునీతతో నాకు పెళ్ళయిపోయింది. రాజారావు మధ్యవర్తిత్వం నడపకపోయి ఉంటే సునీత పట్ల నాకున్న ప్రేమ మనసులోని అట్టడుగు పొరల్లోంచి బయటికి వచ్చి ఉండేది కాదు.

నాకు పెళ్ళయిన ఆరు మాసాలకి రాజారావు పెళ్ళికూడా అయిపోయింది. ఇద్దరమూ సంసార బాధ్యతల్లో పడినందు వల్ల కలిసి సినిమాలకూ షికార్లకూ తిరగడం తగ్గింది. ఆఫీసులో లంచ్ టైములో కలవడమే.

కొన్ని సంవత్సరాల తరువాత సొంత ఇల్లు కట్టుకుని రాజారావు మరేడిపల్లి వెళ్ళిపోయాడు. నేను ఉండేది చిక్కడపల్లిలో. రాజారావు యిల్లు కట్టకముందు మా యింటికి దగ్గర్లోనే ఉండేవాడు. కాబట్టి అప్పుడప్పుడు నేనూ సునీతా వాళ్ళింటికి వెళ్ళడం, లేదా రాజారావు వాళ్ళావిడతో మా యింటికి రావడం జరుగుతుండేది. కానీ ఇళ్ళు దూరమైనాక రాకపోకలు కాస్త తగ్గాయి. ఎప్పుడైనా శలవురోజు నేనూ, సునీత రాజారావు



యింటికి వెళ్తుండేవాళ్ళం. అలా సంవత్సరాలు దొర్లిపోయాయి

నాకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. ఈ మధ్యనే అమ్మాయి పెళ్ళి చేసేశాను అబ్బాయి ఇంజనీరింగ్ పాసయి ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.

రాజారావుకి ఇద్దరు మగపిల్లలు ఒక ఆడపిల్ల. మగపిల్లలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. యిద్దరికీ పెళ్ళిళ్ళు అయ్యాయి రాజారావు రెండు నెలల క్రితం ఉద్యోగంలోంచి రిటైరయ్యాడు

"రిటైరయ్యానని నాకేం దిగులుగా లేదు... ఉద్యోగం చేసే కొడుకులు ఇద్దరున్నారు కాలు మీద కాలేసుకుని తింటాను" అన్నాడు రాజారావు ఫేర్‌వెల్ పార్టీరోజున నాతో

నా సర్వీసుకూడా మరో నాలుగు నెలలేఉంది. రిటైరయిన రెండు నెలలకే రాజారావు పోయాడు

రాజారావు పోయాడంటే ఇంకా నమ్మకం కుదరడం లేదు కలలా ఉంది

కంటి చివర తడిని తుడుచుకున్నాను

హఠాత్తుగా నాకు వార్ధక్యం వచ్చేసినట్టు అనిపించింది

ఇల్లు వచ్చేసింది

సాయంత్రం—

సునిత నేనూ ఆ బస్సూ ఈబస్సూ మారి ఒక గంటకి మారేడ్‌పల్లి చేరుకున్నాం

ఆ యింటిముందు ఆగిన నాకు అది రాజారావు ఇల్లేనా అని అనుమానం వచ్చింది. లైట్ గ్రీన్ కలర్ ఇలు కొబ్బరిచెట్లు, నెంబరు కూడా అదే...రాజారావు యిల్లే

లోపలినుండి పెద్దగా రొదచేస్తూ స్టీరియో లోంచి పాప్‌మ్యూజిక్ వినిపిస్తుంది ఎంతో సిబ్బంగా ఉంటుంది అక్కడి వాతావరణం అనుకున్నాను

గేటు తీసుకుని సునీత, నేనూ లోపలికి అడుగు పెట్టాం

"అమ్మా...అంకుల్ వచ్చారు" అన్నాడు మాకు ఎదురువస్తూ రాజారావు పెద్దకొడుకు గోపి.

"రండి కూర్చోండి"

తను కూర్చుంటూ మాకు సోఫా చూపించాడు

మేము కూర్చున్నాము అబ్బాయి ముఖంలో మాకు తండ్రి పోయాడన్న విచారం ఏమీ కనబడడం లేదు,

స్టీరియో మోత ఇంకా చెవులు బ్రద్దలు కొట్టేస్తుంది

ఇంతలో రాజారావు భార్య లలిత వచ్చింది గోపి లోపలికి వెళ్ళి స్టీరియో కట్టేసి వచ్చాడు

లలిత ఏమీ మాట్లాడలేదు

మౌనంగా మా ఎదురుగా తల వంచుకుని కూర్చుంది. ఆమె ఐదాలు, తల జారుతున్నాయి. ఊపిరి ఎగ పీలుస్తుంది

సునీత ఆమె ప్రక్కకి వెళ్ళి కూర్చుని ఆమె తలమీద చెయ్యివేసి నిమరసాగింది.

"అసలు అనుకోలేదు అన్నయ్యగారూ... హఠాత్తుగా"

మాటలు ఇంకా రాలేదు గొంతునుండి సన్నని మూలుగు ఏడుస్తున్నట్లుగా.

నాకేమి తోచలేదు ఇంత వయసు వచ్చినా ఇలాంటి సందర్భాల్లో ఏమి మాట్లాడాలో నాకు అర్థం కాదు బాధ పడొద్దని ఎలా చెపాము? ఎవరికైనా బాధ కలిగించే విషయమే మరి

"ఊరుకోండి...గుండె రాయి చేసుకోవాలి ఆరోజు అందరికీ వస్తుంది మీకూ...నాకూ... సునీతకీ...అందరికీ..."

ఎలాగో ఆ నాలుగు ముక్కలూ అన్నాను గానీ నా మాటలు నాకే అర్థం పర్థం లేనివిగా అనిపించాయి

"ఊరుకో వదినా" సునీత ఆవిడ తల నిమురుతూ అంది

గోపి యింటి కప్పుకేసి చూస్తూ కూర్చున్నాడు

ఒక అయిదు నిముషాల పాటు అందరం మౌనంగా కూర్చున్నాము లలిత కళ్ళు తుడుచుకుంది. ముక్కు చీదింది

"ఆయన పోయి వారం అయింది మీకు ఇప్పటిదాకా తెలియదా,"

ఆవిడ సునీత ముఖంలోకి అనుమానంగా చూస్తూ అడిగింది

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"లేదు వదినా.. మావారికి ఈరోజు ప్రొద్దున్నే తెలిసింది" అంది సునీత

ఇంతలో గోపి భార్య పద్మ రాజారావు కూతురు జ్యోతి వచ్చారు పద్మ చంకలో ఆమె కొడుకు ఉన్నాడు

"నమస్తే అంకుల్...నమస్తే ఆంటీ..."

"నమస్తే అండి"

"నమస్తే. నమస్తే...కూర్చోండి"

వాళ్ళిద్దరూ కూర్చున్నారు జ్యోతి ముఖంలో కాస్త విషాదం కనిపిస్తుంది

"ఏమ్మా పరీక్షలు అయిపోయాయా?"

తల క్రిందికి వంచుకునే అయ్యాయి అన్నట్టు తల ఊపింది జ్యోతి

"మీ పిల్లలు ఎలా ఉన్నారన్నయ్యా?"

అన్నది లలిత ముఖానికి చిరునవ్వు పులుముకుంటూ.

"బాగానే ఉన్నారు"

"అబ్బాయి ఉద్యోగం చేస్తున్నాడుగా... పెళ్ళి చేసెయ్య కూడదూ?"



## నీటుగా


ఆఫీసు కెళ్ళబోతున్నాడు శ్యామ్.

"ఆ పకీరు వేషంలో ఆఫీసుకెళ్ళక పోతే గడ్డం గీయించుకుని కాస్త నీటుగా వెళ్ళకూడదూ." అంది శ్యామల

"గెడ్డం తీయించుకుని నీటుగా వెళితే డబ్బులొచ్చాయనుకుని అప్పులోళ్ళు ప్రాణం తీస్తారే" అన్నాడు శ్యాం.

-సి హెచ్ ప్రసాదరావు (నిడుబ్రోలు)

## పోరు



"సంబంధాలు చూస్తున్నాం వదినా...మంచిది పడవాలిగా" అంది సునీత

ఇందాక మా ముందు ఏడ్చిన లలితేనా ఈమె అనిపించింది నాకు ఆ క్షణాన ఆమె మామూలుగానే ఉంది.

ఏడవకపోతే బావుండదేమో అని ఏడవలేదు కదా?

ఈ జీవితంలో మనం చాల పనులు మనకోసం కాక ఇతరులకోసమే చేస్తాం, దాని కొద్ది సమయం మాత్రమే మనం మనలాగా ప్రవర్తిస్తాం-ఒంటరిగా ఉన్నప్పుడో మనల్ని ఇతరులు గమనించడంలేదని మనం అనుకున్నప్పుడో...

బాబిగాడు పద్మ ఒళ్ళోంచి క్రిందకిదిగి లోపలికి పరుగెత్తాడు వాడికి మూడేళ్ళు ఉంటాయి

"మా మనవడు మహా అల్లరండి...యిల్లు పీకి పందిరేస్తాడు" అంది లలిత.

ఆవిడ మాటలు ఇంకా పూర్తి కానేలేదు బాబిగాడు రాజారావు వాయించే వీణని బరాబరా ఈడ్చుకుని బయటికి తీసుకువచ్చాడు

"అరెరె...వీణ.." నేను కంగారు పడ్డాను.

"తాతయ్యా...నేను వీణ వాయిస్తా చూడు.." అంటూ బాబిగాడు తీగెలుపట్టి లాగుతున్నాడు

"వీణ పాడయిపోతుంది...వాడి చేతిలోంచి తీసుకోండి' అన్నాను నేను

"ఒరేయ్ గోపీ...ఆ వీణని వీడికి అందకుండా ఎక్కడైనా పెట్టండి అది అమ్మేస్తే వెయ్యి రూపాయల దాకా వస్తుందని ప్రక్కింటావిడ చెప్పింది..."

నా గుండెలో కలుక్కుమంది

ఆ వీణని రాజారావు తంజావూరునుండి ప్రత్యేకంగా చేయించి తెప్పించాడు అదంటే అతనికి ప్రాణం

గోపి వీణని తీసుకెళ్ళాడో లేదో బాబిగాడు, చేతిలో కళ్ళద్దాలతో ప్రత్యక్షమయ్యాడు ఆ కళ్ళ జోడులో ఒక అద్దం పగిలిపోయి ఉంది.

"వదినా వాడు కళ్ళద్దాలు పగలగొట్టేశాడు.. మీవేనా?" సునీత బాబిగాడి చేతిలోని కళ్ళద్దాలు అందుకోవాలని ప్రయత్నిస్తూ అంది

"ఉండనివ్వండి...అవి నావి కావు... ఆయనవి...అవి ఎందుకు పనికి వస్తాయి?" అంది లలిత

"పద్మా...మనం బయలుదేరదామా?" అన్నాడు గోపి

పద్మ లేచి నిలబడింది.

"ఈ వేళ మా పెళ్ళిరోజు అంకుల్. అలా బయటికి వెళ్ళి హోటల్లో భోజనంచేసి సెకెండ్ షో చూద్దామని బయలుదేరేం ఇంట్లో చేసుకుందా మనుకున్నాంగాని...నాన్న పోయారుగా. సారీ అంకుల్...మీరు ఉండగానే వెళ్ళిపోతున్నాం"

"ఫరవాలేదు...మీ పెళ్ళిరోజు కదా?" అన్నాను

గోపి. పద్మ వెళ్ళిపోయారు.

"బాబిగాడు వాళ్ళమ్మా నాన్నా వెళ్ళిపోతుంటే ఏడవడం లేదే!" అంది సునీత కళ్ళద్దాలు అటూ ఇటూ పీకుతున్న బాబిగాడిని చూస్తూ

"వాడికి నా దగ్గరే ఎక్కువ అలవాటు. జ్యోతీ..అంకుల్‌కీ, ఆంటీకీ డబ్బాలోని స్వీట్సూ, కారాబూందీ తెచ్చిపెట్టు"

జ్యోతి లేవబోయింది

"వద్దమ్మా...కూర్చో మేము యిప్పుడే టిఫిన్ చేసి వస్తున్నాము" అన్నాను.

"కొద్దిగానే"

"వద్దు...వద్దు..." సునీత కూడా అభ్యంతరం పెట్టింది

కనీసం కాఫీ అయినా త్రాగండి జ్యోతీ!... నువ్వు బాబిగాడిని చూస్తూవుండు నేను కాఫీ పెట్టి వస్తా దీనికి కాఫీ కాచడంకూడా రాదు అన్నయ్యా. పెళ్ళయ్యాక ఎలానో ఏమో" అంటూ లేచింది లలిత

"నేనూ వస్తా పద వదినా" అంటూ సునీత లలిత వెనకాలే వంటింటిలోకి వెళ్ళింది

"పరీక్షలు బాగా రాశావమ్మా?" ఏమీతోచక అడిగాను జ్యోతిని

"రాశాను అంకుల్"

"ఫైనల్ యియరేనా?"

"కాదు...సెకండ్ యియర్..."

"ఊహూ"

కాస్సేపు నిశ్శబ్దంగా కూర్చున్నాను వంటింటిలోంచి రాజారావు భార్య. సునీతల సంభాషణ అస్పష్టంగా వినిపిస్తుంది

నామనసంతా గజిబిజిగా తయారైంది. ఇక్కడికి రాకుండా ఉండాల్సింది అనిపించింది. కాని రాకపోయినా బావుండదు

మనిషి చనిపోయిన తరువాత అతనికి విలువ ఏమాత్రం ఉండదా? అతని తాలూకు జ్ఞాపకాలు శరీరంతో బాటే సమాధి అయిపోతాయా? మనిషి పోతే అతని తాలూకు మనుషులు ఏడ్చే ఏడుపు గాని పడే బాధగాని కేవలం అసంకల్పిత ప్రతీకార చర్యా? ఈ అనుబంధాలూ. ఆప్యాయతలూ. ప్రేమలూ, ఒకరు లేకపోతే ఒకరు బ్రతికిలేక పోవడాలూ ఇవన్నీ భ్రమలేనా?

"ఫట్"మని శబ్దం వచ్చింది.

బాబిగాడి వంక చూశాను కళ్ళద్దాంలోని రెండో అద్దంకూడా పగిలిపోయింది. వాడు ఫ్రేమ్‌ని వంచడంలో నిమగ్నమయి ఉన్నాడు

లలిత, సునీత హాల్లోకి వచ్చారు

"తీసుకోండి అన్నయ్యా" కాఫీ కప్పులు ఉన్న ట్రే ముందుకి చాపింది లలిత.

నేనూ సునీతా కాఫీ తీసుకుని మెల్లిమెల్లిగా



## అదృష్టవంతుడు

"నువ్వు కొత్తగా అపాయింట్ చేసుకున్న సెక్రెటరీ ఎలా వుందోయ్" అడిగాడు మాధవ్.

"ఆమె కేరక్టరు మంచిదికాదని అనుమానంగా వుందోయ్" అన్నాడు ప్రసాద్.

"నిజమా, అయితే నువ్వెప్పుడూ అదృష్టవంతుడివేనోయ్" అన్నాడు మాధవ్.

నూతన (గుంటూరు)

లెక్క



సిప్ చెయ్యడం మొదలుపెట్టాం

"అన్నట్టు మీ రెండో అబ్బాయి చిన్న కోడలూ ఏరీ" అన్నాను కాఫీ కప్పు క్రింద పెడ్తూ

"వాళ్ళు మొదటి ఆట సినిమాకి వెళ్ళారు అవునుగానీ అన్నయ్యగారూ...మా యిద్దరు అబ్బాయిలూ లేరు కాబట్టి మీకో సంగతి చెప్తాను కాస్త మీరే ఏం చెయ్యాలో చెప్పండి..."

నేను ప్రశ్నార్థకంగా చూశాను

"ఆయన దాచిన డబ్బు కోసం వీళ్ళిద్దరూ ఆయిదారు రోజుల్నుండీ దెబ్బలాడుకుంటున్నారు ఆయిన బ్యాంకు ఎక్కౌంటులో నలభై వేలదాకా ఉన్నాయి అవి ఏం చేసుకుంటామని అంటున్నారు

నాకు మతిపోయింది.

ఆయిదారు రోజులనుండీ దెబ్బలాడుకుంటున్నారంటే బహుశా రాజారావు మరణించిన మర్నాటి నుండే అన్నమాట ఎంత దారుణం!...

"మీరు ఒప్పుకోకండి జ్యోతి పెళ్ళికి ఆ డబ్బుని ఉపయోగించండి" అంది సునీత

"డబ్బు పంచేసుకుంటే దీని పెళ్ళికి డబ్బెలా వస్తుందీ ఎవరిస్తారూ అని నేనూ అన్నాను. దాని పెళ్ళి మేము తలా కొంచెం పెట్టి అయినా చేస్తాం అని అంటున్నారు"

వాళ్ళు జ్యోతి పెళ్ళి గురించి పట్టించుకుంటారన్న నమ్మకం నాకు లేదు. కానీ ఆ మాట అనలేను కదా

జ్యోతి వంక చూశాను ఆ అమ్మాయి ముఖం దీనంగా ఉంది.

ఇందాక తండ్రిపోయినవల్ల ఆ దిగులు అనుకున్నాను కానీ...తన పెళ్ళి కాదేమో అన్న భయం వల్లనేమో ఆ దిగులు!...చెప్పలేను అయినా కావొచ్చు.

"అయినా యిప్పుడు సమస్య దాని పెళ్ళి గురించి కాదు అన్నయ్యగారు దాని పెళ్ళికి అప్పుడే ఏం తొందరొచ్చింది? ఇంకా డిగ్రీ పూర్తి కావాలి...ఆ తరువాత సంబంధాలు వెతకాలి మంచి సంబంధం కుదరాలి. అందేమీ పైనే పెట్టదూ? నేను అబ్బాయిలిద్దరికీ డబ్బు పంచేద్దామనే నిర్ణయించుకున్నాను దీని పెళ్ళి వాళ్ళే చేస్తారు..." అంది లలిత.

"మరి నా సలహా ఏ విషయంలో"

"పెద్దవాడు తనకి ఎక్కువ డబ్బు ఇవ్వాలని అంటాడు. వాడు డిగ్రీవరకే చదివాడు చిన్నవాడు పోస్టుగ్రాడ్యుయేషన్ చేశాడు ఆయన వాడి చదువు కోసమే ఎక్కువ ఖర్చుచేశారని, అందుకని వాడికి తక్కువ డబ్బు ఇవ్వాలని వీడి వాదన. ఈ విషయమై ఇప్పుడు అన్న తమ్ముళ్ళిద్దరికీ మాటలు కూడా లేవు"

సునీల్ నేను ముఖముఖాలు చూసుకున్నాం.

"ఏమో...వాళ్ళకి డబ్బు పంచడం మంచిది కాదు అంతకంటే ఎక్కువ నేనేమీ చెప్పలేను" అన్నాను.

వాళ్ళు కోరిన విధంగా డబ్బు పంచకపోతే తనని సరిగా చూడరని ఆవిడ ఆ నిర్ణయం తీసుకున్నట్లు అనిపించింది నాకు.

స్ట్రీ గుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్!!...

"ఈ ఒకటి రెండు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి"

తనలో తను అనుకుంటున్నట్టుగా అంది లలిత.

బాబిగాడు గదిమూల కూర్చుని తీరుబడిగా పుస్తకాల కాగితాలు చింపి పోగులు పెడ్తున్నాడు.

"ఆ పుస్తకాలు పనికిరావా?" అని అడిగాను

"ఇప్పుడా పుస్తకాలు ఎవరు చదువుతారు అన్నయ్యగారూ మంచి మంచి పుస్తకాలు అప్పు



ఏ. సి.

"ఇడ్లీ ఇంత చల్లగా వుందేమిటి?" కోపంగా అన్నాడు కోదండం.

"హుష్...పెద్దగా అరవకండి మీరు ఏ. సి హోటల్‌కి రావడం ఇదే మొదటిసారను కుంటారు" అన్నాడు సర్వర్.

-కలిమిత్రీ (కొత్తరెడ్డి పాలెం)

డొకటీ ఆయనకొని ఇంట్లో పెట్టారు మా వాళ్ళకి ఎప్పుడూ ఆ స్టీరియో, టేప్ రికార్డరు తప్ప మరొకటి పనికిరాదు జ్యోతీ!...బాబిగాడి దగ్గర పుస్తకాలు తీసి అలమారలో సర్దెయ్. పాత పుస్తకాలు కొనేవాడు వస్తే ఈసారి వాటిని అమ్మేయాలి...ఇంట్లో ఎందుకూ చెత్తలా?"

నేను వాచి చూసుకున్నాను. అప్పుడే ఎనిమిది గంటలైంది సునీత వంక చూశాను తను తల ఊపింది

"ఇంక వస్తామండీ..." సోఫాలోంచి లేచాను. సునీత కూడా లేచింది

"ఇంకాస్సేపు కూర్చోకూడదూ?" తనూ లేస్తూ అంది లలిత

"ఆ మూలదాకా వెళ్ళాలి...వంట చేసుకుని తినాలి" అంది సునీత

"ఈ సారి ఏ శలవు రోజో తీరుబడిగా రండి..."

"మంచిదమ్మా...వస్తాం..."

వెనక్కు తిరిగాను

గోడకి రాజారావు ఫొటో వ్రేలాడుతుంది. దానికి దండవేసి ఉంది సగం సగం కాలి, ఆరిపోయిన అగరు వత్తులు ఫ్రేముకి గుచ్చి ఉన్నాయి నేను కూర్చున్న సోఫా వెనుక గోడకి ఆ ఫొటో ఉన్నందువల్ల ఇంత సేపు దాన్ని చూడలేదు

"మా వాళ్ళకి చాల శ్రద్ధ అన్నయ్యగారూ. రోజూ రెండు పూటలా అగరువత్తులు వెలిగించి పెడ్తారు" అంది లలిత ఫొటో చూస్తున్న నాతో


నేను బలవంతంగా ఓ నవ్వు పారేసి

"వస్తాం" అన్నాను.

సునీత, నేనూ రోడ్డుమీదికివచ్చాం. అప్పటికే ఆలస్యం అయింది. బస్సు అయితే ఇంకా ఆలస్యం అవుతుంది. అందుకే ఆటుగా పోతున్న ఆటో పిలిచి

తాజా వార్త

రవి...



ఇద్దరం ఎక్కాం.

"చిక్కడపల్లి" చెప్పాను ఆటో కదిలింది.

ఇద్దరం కాస్సేపు మౌనంగా కూర్చున్నాం.

"ఆవిడకి యింటిని శుభ్రంగా ఉంచుకోవడం అస్సలు తెలీదండి" అంది సునీత

"ఏం?"

"ఆవిడ కాఫీ కాచడానికి వంటింట్లోకి వెళ్తే కూడా నేనూ వెళ్ళాను కదా.... అబ్బబ్బ... ఆ వంటింటి అలమారు నిండా చిందర వందరగా ఖాళీ సీసాలూ, డబ్బాలూ ఉన్నాయ్ అవన్నీ ఎందుకు అలా పెట్టుకున్నారూ అంటే ఉండనీ ఎందుకైనా పనికివస్తాయ్ అంది. వంటింటిని ఆనుకుని స్టోర్ రూము ఉంది దానిలో ఖాళీ రేకు డబ్బాలూ, సోడా సీసాలూ విరిగిపోయిన చెక్క ముక్కలూ ఇంకా పనికిరాని సామానులు చాలా పడి ఉన్నాయ్ అవన్నీ పారేసి యింటిని నీటుగా సర్దుకోవచ్చుగా... అంటే దేనికైనా పనికి వస్తుందట"

నాకు విరిగిపోయిన రాజారావు కళ్ళద్దాలు, తీగెలు తెగిపోయి అక్కడక్కడా దెబ్బతిన్న వీణా, బాబిగాడు చింపి పోగులు పెడుతున్న రాజారావు పుస్తకాలు గుర్తుకు వచ్చాయ్

చాలామంది యిళ్ళలో స్టోర్ రూముల్లో ఖాళీ సీసాలూ, డబ్బాలూ, అట్టపెట్టెలూ, చెక్క ముక్కలూ లాంటి పనికిరాని సామానులు ఉంటాయి అవి ఉపయోగపడకపోయినా మనం వాటిని అలానే ఉంచుకుంటాం

కాని కొన్ని సంవత్సరాలపాటు మనతో కలిసి జీవించి, మనతో, ప్రేమలూ, ఆత్మీయతలూ, రకరకాల అనుభవాలూ పంచుకున్న మనిషి మరణిస్తే అతని తాలూకు వస్తువులు మాత్రం మనం అతని జ్ఞాపక చిహ్నాలుగా దాచుకోం

"ఏమిటి ఆలోచిస్తున్నారు?... నేను చెప్పింది నిజం కాదా?"

సునీత నా భుజం తట్టింది.

రాజారావు కళ్ళద్దాలు, పుస్తకాలు, వీణ నా కళ్ళముందు తిరిగాయ్.

"పనికిరాని వస్తువులు.. పనికిరాని వస్తువులు" నాలో నేను అనుకుంటున్నట్లు అన్నాను.

ఆటో హోరులో నా మాటలు వినబడలేనట్లుంది.

"ఏమిటి అంటున్నారు?"

సునీత అడుగుతూంది. ❋



## రష్యా జోకు

రష్యా గురించి అమెరికాలో చెప్పుకునే జోక్

ఓ ఫ్యాక్టరీ కార్మికుడు స్నేహితునితో ఇలా చెప్పుకుపోతున్నాడు.

"నేనిక్కడ ఎలా పని చెయ్యాలో అర్థం కావటం లేదు. అయిదు నిమిషాలు ముందుగా ఫ్యాక్టరీకి వెళితే ఏదో విధ్వంసక చర్య కోసం వచ్చావంటారు అయిదు నిమిషాలు ఆలస్యంగా వెళితే ఉత్పత్తిని కుంటుపరచి ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్నావంటారు"

"పోనీ కరెక్ట్ టైముకెళ్ళు" అన్నాడు స్నేహితుడు.

"అలా చేస్తే కొంపమునుగుతుంది. అంత కరెక్ట్‌గా చూపే గడియారం ఏ దేశం మంచి స్మగుల్ చేశావని జైల్లో పెట్టగలరు" అన్నాడు కార్మికుడు.

—నూతన్ (గుంటూరు)

